సంపుటి :02 సంచిక :138 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

సోమవారం 21, జూలై 2025

# రేషన్ కార్డు నిరుపేదలకు సంజీవని



- పదేళ్ల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం చరమగీతం
- రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని

02



### ఆర్థిక ఇబ్బందులున్నా..

# అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు

- రాష్ట్ర మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు
- చెల్పూర్ లో రూ.5.50కోట్లతో బస్ స్టాండ్ నిర్మాణం ప్రారంభం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రశంసలు

02

### మాఫియా ఫియర్ –2

- టీనేజీ దాటేలోపే విద్యార్థి ఉద్యమాల వైపు పయనం
- పార్టీ లేదా సంఘం లక్ష్యాలపై అవగాహన లేకుండానే వాటిలో చేరిక

# స్టూడెంట్ లీడర్



## విద్యార్థి సంఘం జలగలు

02

- ప్రభుత్వ బడులు, వసతి గృహాలే టార్గెట్
- నిబంధనలు, మెనూ అమలు కాకపోవడంపై ఆందోళనలు
- బేరం కుదిరితే సరి లేకపోతే ప్రెస్ మీట్
- హెచ్ఎం, వార్డెన్ డబ్బు లిస్తే.. ఇక కథ సుఖాంతం

ఆశ్రమ పాఠశాలల్లో, ఎస్టీ వసతి గృహాల్లో సిండికేట్ మాఫియా దోపిడీపై గత సంచికలో పాఠకులు 'మాషియా ఫియర్' అనే కార్టెన్ రైజర్ కథనాన్ని చదివి ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఆశ్రమ పాఠశాలలో అవినీతి నిరోధ శాఖ (ఏసీబీ) దాడులపై సాగిందా కథనం. అలాంటి దాడుల వెనుక సిండికేట్ సభ్యులైన విద్యార్థి సంఘాల నేతలు, సామాజిక వర్గాల పేరుతో చలామణి అయ్యే నాయకులు, దళారులు, ఇలా ఎంతో మంది ఉన్నారని పాఠకులు ప్రాథమికంగా తెలుసుకున్నారు. ఈరోజు.. అసలు మాఫియా. లేదా 'సిండికేట్ కు మూలం ఎక్కడ నుంచి ఉంది? మాఫియాలో మొదట క్షేత్రస్థాయిలో మనకు కనిపించేది ఎవరో? తెలుసుకుందాం !

—అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

### జ్యువెలరీ షాపులో

# భారీ చోరీ

- గ్యాస్‌కట్టర్‌తో షట్టర్ తెరిచి లోపలికి చొరబడిన దొంగలు
- 18 కిలోల బంగారం, రూ.22 లక్షల నగదు చోరీ
- చోరీ జరిగిన బంగారం దుకాణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

02



# కలెక్టర్లతో సీఎం వీసీ

పలు అంశాలపై సమీక్ష

05

# జ్యువెలరీ షాపులో భారీ చోరీ

అక్షరదర్బార్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎంజీ రోడ్డులోని శ్రీసాయి సంతోషి జ్యూయలర్ దుకాణంలో భారీ చోరీ జరిగింది. పక్కా ప్రణాళిక ప్రకారం దుండగులు దుకాణం వెనుక వైపు ఉన్న గోడకి రంధ్రం వేసి గ్యాస్ కట్టర్‌తో షట్టర్ కట్ చేసి షాప్ లోపలికి ప్రవేశించారు. ముఖానికి మాస్కులు వేసుకొని సీసీ కెమెరాలపై క్లాత్ వేశారు. సుమారు 18 కిలోల బంగారం, రూ.22 లక్షల నగదు అపహరణకు గురైందని దుకాణం యజమాని కిశోర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సూర్యాపేటలో చోరీ జరిగిన సాయి సంతోషి జ్యూయలర్ దుకాణాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నర్సింహ పరిశీలించారు. దుండగులు రెక్కీ నిర్వహించి పథకం ప్రకారమే దుకాణం వెనుక వైపు ఉన్న గోడకి రంధ్రం వేసి గ్యాస్ కట్టర్‌తో షట్టర్ కట్ చేసి షాప్ లోపలికి ప్రవేశించారని తెలిపారు. ముఖానికి మాస్కులు వేసుకొని సీసీ కెమెరాలపై క్లాత్ వేశారన్నారు. మొత్తం 5 బృందాలు ఏర్పాటు చేసి దుండగులు కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# రేషన్ కార్డు నిరుపేదలకు సంజీవని

- పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం
- రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హనుమకొండ: కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సోమవారం నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధా రాణితో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ,104, 108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని, నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా తెలంగాణలో ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని, రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# స్టూడెంట్ లీడర్

## మాఫియా ఫియర్ –2



## విద్యార్థి సంఘం జలగలు

- టీనేజీ దాటేలోపే విద్యార్థి ఉద్యమాల వైపు పయనం
- పార్టీ లేదా సంఘం లక్ష్యాలపై అవగాహన లేకుండానే వాటిలో చేరిక
- ప్రభుత్వ బడులు, వసతి గృహాలే టార్గెట్
- నిబంధనలు, మెనూ అమలు కాకపోవడంపై ఆందోళనలు
- బేరం కుదిరితే సరి లేకపోతే ప్రెస్ మీట్
- హెచ్ఎం, వార్డెన్ డబ్బులిస్తే.. ఇక కథ సుఖాంతం

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : ఆశ్రమ పాఠశాలల్లో, ఎస్టీ వసతి గృహాల్లో సిండికేట్ మాఫియా దోపిడీపై గత సంచికలో పాఠకులు 'మాఫియా ఫియర్' అనే కార్టెన్ రైజర్ కథనాన్ని చదివి ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఆశ్రమ పాఠశాలలో అవినీతి నిరోధ శాఖ (ఏసీబీ) దాడులపై సాగిందా కథనం. అలాంటి దాడుల వెనుక సిండికేట్ సభ్యులైన విద్యార్థి సంఘాల నేతలు, సామాజిక వర్గాల పేరుతో చలామణి అయ్యే నాయకులు, దళారులు, ఇలా ఎంతో మంది ఉన్నారని పాఠకులు ప్రాథమికంగా తెలుసుకున్నారు. ఈరోజు.. అసలు మాఫియా. లేదా 'సిండికేట్ కు మూలం ఎక్కడ నుంచి ఉంది? మాఫియాలో మొదట క్షేత్రస్థాయిలో మనకు కనిపించేది ఎవరో? తెలుసుకుందాం !

నూనుగు మీసాల ప్రాయంలో విద్యార్థి ఉద్యమాలకు ఆకర్షితులైన వారు, వాటి నేపథ్యము, వాటి లక్ష్యాలు తెలియకుండా ఆ విభాగంలో చేరతారు. పార్టీ అయితే పార్టీ, సామాజిక వర్గ సంఘమైతే సంఘం. ఇలా ఆ పార్టీ సంఘంలో నమ్మకమైన విద్యార్థి సంఘం నేతగా ఒక్కో మెట్టు ఎదుగుతారు. అలా ఎదిగే క్రమంలో డబ్బు.. అన్నేది వాళ్లని ఆకర్షిస్తుంది. కళాశాలల యాజమాన్యాలు. వసతి గృహాల యాజమాన్య నిర్వాహకులు, వార్డెన్లు ఇచ్చే తాయిలాలను పార్టీ లేదా సంఘానికి పెట్టి అప్పగిస్తారు. అది చూసి సదరు నాయకులు. ఉసూరుమంటారు. మొత్తం డబ్బు అటే పోతే.. ఇక మా సంగతేంటి?' అనే ప్రశ్న వీరిలో మొదలవుతుంది. డబ్బు ఆశ వారిని ఉన్న చోట ఉండనివ్వదు. ఇక స్వయంగా వాళ్లే దందాలోకి దిగుతారు. మొదట చిన్న చిన్న విద్యా సంస్థలను టార్గెట్ చేస్తారు. ఆ విద్యాసంస్థలన్నీ దాదాపు ప్రభుత్వ బడులు లేదా వసతి గృహాలే అయి ఉంటాయి.

### సంఘాల నుంచి బహిష్కృతులు..

విద్యా సంస్థలు, వసతి గృహాల్లో విద్యార్థి నేతలు దోచుకుతింటున్నారని తెలిసి, ఆయా సంఘాల జిల్లా స్థాయి నేతలు వారిని టార్గెట్ చేస్తారు. దందా చేస్తున్న విద్యార్థి నేతలను, ఆ సంఘం నుంచి 'బహిష్కరిస్తారు. వాళ్లంతట వాళ్లు బహిష్కరించారా? సరేసరి. లేదంటే.. ఆ విద్యార్థి నేతలే పార్టీ లేదా సంఘం వాళ్లను బహిష్కరించేలా చేసుకుంటారు. అందుకు అవసరమైతే బాహాటంగానే దందా షురూ చేస్తారు. పలు విద్యార్థి సంఘాలకు తెలిసేలా డబ్బు గుంజడం మొదలు పెడతారు. మరి అంత దోపిడీ చేస్తుంటే సంఘాలకు, పార్టీలకి చెడ్డ పేరు కదా! ఇక తప్పనిసరిగా ఆ విద్యార్థి నేతలను బహిష్కరించాల్సి పరిస్థితి. ఒక్కసారి సంఘం నుంచి బహహ్కృతులయ్యారా? ఇక వారు పట్టపగ్గాల్లేని అక్రమార్కులవుతారు. ఇలాంటి వారంతా ఒక గ్రూప్ గా ఏర్పడతారు. మూకుమ్మడిగా వసూళ్లు ప్రారంభిస్తారు. ఇలాంటి వాళ్ల కోసమే ఎదురు చూస్తున్న దళారీ.. ఇక వాళ్లని వలలో వేసుకునేందుకు సిద్ధమవుతాడు. దళారీ లీలలపైనే మా తర్వాతి కథనం..

### ముందు బెదిరింపులు

వసతి గృహాలు, ప్రభుత్వబడులను టార్గెట్ చేసుకున్న నేతలు. ఇక దందాలోకి దిగుతారు. మీ వసతి గృహం, మీ బడిలో ఆ నిబంధన అమలు కావడం లేదు. ఈ నిబంధన అమలు కావడం లేదని సన్నాయి నొక్కులు నొక్కుతారు. చివరకు ఆ విద్యాసంస్థ సంస్థ యజమానో.. ప్రిన్సిపాలో, ఆ వసతి గృహం వార్డెనో దిగివచ్చే - ఎదురు చూస్తారు. ఒకవేళ బేరం కుదిరితే ఆ ఫలానా అమౌంట్ తీసుకుని గమ్మునుంటారు. బేరం కుదరలేదా? ఇక తమకున్న పరిచయాలతో మీడియాను రంగంలోకి దింపుతారు. చిన్న చిన్న యాట్యూబ్ చానెళ్లు, పీడీఎఫ్ పత్రికల్లో ప్రెస్మీట్ అంటూ నిందారోపణలు చేస్తారు. అవన్నీ సదరు. థర్డ్ గ్రేడ్ మీడియాలో ప్రచురితమవుతాయి. లేదంటే వీడియో రూపంలో ప్రసారమవుతాయి. వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడతాయి. అది కాస్త విద్యాశాఖ అధికారుల వద్దకు చేరితే ఇక వార్డెన్లు, హెచ్ఎంలకు దడదడ. అప్పటికప్పుడు పై అధికారులకు ఏదో సర్ది చెప్పుకొని, తర్వాత విద్యార్థి నేతలు అడిగినంత ముట్ట జెప్తారు.



# ఆర్థిక ఇబ్బందులున్నా.. అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు

- రాష్ట్ర మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు
- చెల్పూర్ లో రూ.5.50కోట్లతో బస్ స్టాండ్ నిర్మాణం ప్రారంభం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రశంసలు

అక్షరదర్బార్, చెల్పూర్: ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్ లో కేటీపీపీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.5.50 కోట్లతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మనం చేపట్టే మంచి కార్యక్రమాలకు ఎపుడు దేవుని ఆశీస్సులు ఉంటాయని, అన్ని వేళలా సహకరిస్తారని తెలిపారు. దివంగత నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలని సంకల్పించారని, ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, ధాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షలు ఇస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో అదనంగా 1500 ఇళ్లు ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు 3 సార్లు ఓడిపోయినా ప్రజల మన్ననలు పొంది నాలుగో సారి అత్యధిక మెజారిటీతో గెలిచారని, ఓడిపోతే ప్రజలను ఒదిలేసే వాడు నాయకుడు కాదు, ఓడినా గెలిచినా ప్రజల వెన్నంటి ఉండే వాడు అసలైన నాయకుడని అభినందించారు. నియోజక వర్గంలో గత ప్రభుత్వం హయంలో వరదలు సంభవించి నష్టం జరిగితే అది పూడ్చడానికి కాలుకు బలపం కట్టుకుని మరి అన్ని శాఖల మంత్రుల దగ్గరికి తిరిగి నియోజక వర్గం అభివృద్ధికి నిద్ర హారాలు మాని కృషి చేస్తున్నారన్నారు. కర్ణాల కుంట 180 ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇళ్లు విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇస్తామని పేర్కొన్నారు. సత్తన్నను ఎలా గెలిపించి ప్రభుత్వాన్ని నిలబెట్టారో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఈ ప్రభుత్వానికి మీ అస్సీస్సులు, గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు.

సంవత్సరం కాలం నుంచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళుగా భావించి నడిపిస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పేద విద్యార్థుల విద్యకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గణపురంలో 60 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని మహిళలకు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం కొరకు 20 ఎకరాల కేటాయించినట్లు తెలిపారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ గోరికొత్తపల్లి, టేకుమట్లలో రూ.6 కోట్లతో ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గోరికొత్తపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందల సంవత్సరాలు నుండి నియోజక వర్గంలో భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. భూ భారతి చట్టంతో 12 సంవత్సరాలు మోకాపై ఉంటే పట్టాలు జారీ చేయు విధముగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాకు బై పాస్ రోడ్డు, మైనింగ్ కళాశాల, పాలి టెక్నిక్ కళాశాల, డీబీఎం 38 కాలువకు రూ.320 కోట్లు మంజూరు చేయాలని సూచించారు. దీని వల్ల 44700 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్టీసీ ఆర్ ఎం విజయభాను, డీఎం ఇందు, సింగిల్ విండో చైర్మన్లు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టయ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి పద్య పఠన పోటీలకు మహేశ్వరం విద్యార్థిని..



అక్షర దర్బార్, నర్సంపేట : జిల్లాస్థాయి పద్య పఠన పోటీలకు మహేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఎంపిక అయినట్లు మహేశ్వరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ దాశరథి కృష్ణమ చార్యా శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి పద్య పఠన పోటీలకు మండలంలోని మహేశ్వరం గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఇజ్జగిరి లేఖన పాల్గొని తన ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపిక అయిందని తెలిపారు. నర్సంపేట మండలంలో మొత్తం 54 మంది విద్యార్థులు పాల్గొనగా కేవలం 4 గురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. అందులో మహేశ్వరం పాఠశాల విద్యార్థిని లేఖన ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. జిల్లా స్థాయిలో పేరు తెచ్చిన లేఖనకి ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, శుభాకాంక్షలు తెలియజేశారు. మా పాఠశాల విద్యార్థిని ఎంపిక అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ భూక్య రమేష్

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో బాలాజీ వాటర్ ప్లాంట్ ను మాజీ సర్పంచ్ భూక్య రమేష్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగిరేణిగూడెం మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్యా రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ శుద్ధ మంచినీటిని ప్రజలకు అందించాలని బాలాజీ వాటర్ ప్లాంట్ యజమాని జగన్ కు సూచించారు. వ్యాపార రంగంలో ముందుండి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలాజీ వాటర్ ప్లాంట్ యజమాని జగన్ మాట్లాడుతూ 18 లీటర్ల శుద్ధ మంచినీటి ని కేవలం ఐదు రూపాయలకే అందజేస్తున్నామని, కూల్ వాటర్ ను కేవలం 30 రూపాయలకే అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్,



జరుపుల లచ్చు, కృష్ణ, రవీందర్, ముని, వినోద్, జితేందర్ పాల్గొన్నారు.



## ఎస్ఆర్ కళాశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవం



అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు ఉత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థినీలు పాల్గొని గోరింటాకు మొక్కకు పూజలు నిర్వహించి గోరింటాకు తో ఉత్సవం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యేడి సనత్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గోరింటాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. శరీరంలోని వేడిమిని తగ్గించడంలో గోరింటాకు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ, కళాశాల లెక్చరర్స్ జాటోతు సునీత, షారోన్, వరంగంటి శ్వేత, పాలడుగుల సంతోష్, లయన్ ప్రవీణ్, బానోతు వెంకటేశ్వర్లు, సునావత్ రమేష్, శాతరాసి కుమార్, బాదావత్ దేవ్ సింగ్, వరంగల్ సందీప్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివ ఆలయంలో వైభవంగా..



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మొగుల్లపల్లి మండలంలో ఉన్న సాంబశివ దేవాలయంలో సోమవారం మండలంలోని ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బజ్జూరి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు షాలిని, కోశాధికారి మంజుశ్రీ, మండలంలోని ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఖర్గే' జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండీ రంజాన్ అలీ, పసుల రమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్, గూడెల్లి సదన్ కుమార్, చెరుపల్లి మొగిలి, సుదమల్ల కిషోర్, గుట్ట రమేష్, గడ్డం శివ, సదానందం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గండ్ర తీరుపట్ల జర్నలిస్టుల నిరసన

- రాస్తారోకో.. నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ
- మంత్రుల పర్యటన బైకాట్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వ్యతిరేకంగా రాస్తారోకో, ర్యాలీ, నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. సోమవారం నూతనంగా ఏర్పడిన గోరి కొత్తపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో మంత్రుల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన బాధ్యత మరిచి అకారణంగా విలేకరులను నిందించారనే నెపంతో సోమవారం జరిగిన మంత్రుల పర్యటనను భూపాలపల్లి పాత్రికేయులు సామూహికంగా బహిష్కరించి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని గోరికొత్తపెల్లి, గణపురం, భూపాలపల్లి మండలాలలో లక్షలాది రూపాయల వ్యయంతో అమాత్యులు శంకుస్థాపన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిఉంది. అందుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నంప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్యలతోపాటు ఎమ్మెల్యే పాల్గొనే అధికారిక కార్యక్రమాలను, ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా జర్నలిస్టులు గైరాజరయ్యారు. ఈ మేరకు కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు అంబేద్కర్ సెంటర్ దాక ఎమ్మెల్యే వైఖరిని ఖండిస్తూ, బేషరతుగా గండ్ర క్షమాపణ చెప్పాలనే నినాదాలతో భూపాలపల్లి పట్టణ నడిబొడ్డున రాస్తారోకో నిర్వహించి నిరసన గళం విప్పారు. స్థానిక సీఐ నరేష్ రంగ ప్రవేశం చేసి పాత్రికేయులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి విరమింప వేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.



### ఫలించని మధ్యవర్తిత్వం

జర్నలిస్టులు చేపట్టే నిరసన సంగతి తెలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, అప్పం కిషన్లు పాత్రికేయులతో చేసిన మధ్యవర్తిత్వం ఫలించలేదు. మంత్రుల పర్యటన ను బైకాట్ చేయడంతో జర్నలిస్టుల నిరసన కార్యక్రమం భూపాలపల్లి నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది.

## మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేద్దాం



అక్షర దర్బార్, మల్హర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీసుకున్న పెన్షన్ పెంపుదల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేశారపు నరేశ్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచేర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 25న మందకృష్ణ మాదిగ భూపాలపల్లి జిల్లాకు రాబోతున్నారని తెలిపారు. పింఛన్ పెంపు పోరాటంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లవేన రాజేంద్రప్రసాద్, మీసాల లక్ష్మయ్య, ఇందారపు సుమన్, రేపాల లింగయ్య, కేసారపు రమేష్, రేపాల శరత్, సత్తయ్య, శంకరయ్య, శశిధర్ రావు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీ లు ధరించి జర్నలిస్టుల నిరసన



అక్షర దర్బార్, రేగొండ : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆది వారం భూపాలపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేగొండ మండల జర్నలిస్టులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్రెస్ క్లబ్ ఎదుట నినాదాలు చేశారు. గోరి కొత్తపల్లి లో జరిగిన మంత్రుల పర్యటనకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్టెం కోటిలింగం, సామల తిరుపతిరెడ్డి, గాజర్ల తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, బండి కమలాకర్ గౌడ్, సుంకరి శ్రీధర్ పటేల్, బత్తుల ఆనంద్ నేత, బండి సమ్మయ్య గౌడ్, నామాల రమేష్, రొంటాల శంకర్, మంతెన సురేష్, బండారి రాజు, గూనిగంటి రాకేష్ పాల్గొన్నారు.

# 20 టన్నుల యూరియా పంపిణీ

- నానో ఎరువులతో లాభాలేన్నో
- రైతులకు ఎరువులపై అవగాహన
- మండల ఏవో గంగాజమున

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో నానో యూరియా,నానో డీఏపీ వాడేలా రైతులను ప్రోత్సహించాలని సోమవారం మండల వ్యవసాయ అధికారి గంగాజమున ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీ వాడటం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకత నాణ్యత పెరుగుతుందనీ, పంటలకు పర్యావరణ ఒత్తిడి తెగుళ్లను తట్టుకునే శక్తిని అందిస్తాయని అన్నారు. పర్యావరణహితంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. నేలల ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాకుండా గాలి, నీటి, కాలుష్యాన్ని తగ్గిస్తాయని వివరించారు. సంప్రదాయక ఎరువులకు బదులుగా నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి వినియోగం గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రగతి సింగారం లోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నుండి 20 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రైతులు, డీలర్లు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



అక్షర దర్బార్, రేగొండ : కొత్తపల్లి గోరి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సఖపురం దివ్యను తిరుమల గిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం వారు మంత్రుల సభకు హాజరై అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై దివ్యను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, కాంగ్రెస్ నాయకులు పల్నాటి శ్రీను, సిద్ధ సాంబమూర్తి, మచ్చిక రాజ్ కుమార్, లాంచాని దేవేందర్, మామిడాల సందీప్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై వీడియో కాన్ఫరెన్స్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : వర్షాలు, వానాకాలం పంటల సాగు, యారియా, ఎరువులు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నుండి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఏఓ శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎహెచ్ఓ మరియన్న, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం..

- గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ప్రారంభం
- హాజరైన మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు
- బాధ్యతలు చేపట్టిన ఎస్సై దివ్య

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు. అంతకు



ముందు మంత్రులు పీఎస్ నూతన భవనంలో నూతన ఎస్సై దివ్యను, కుర్చీలో కూర్చోబెట్టి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సోమవారం నుంచి కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఏ సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ మల్లేష్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ మండలాల ప్రజలు పాల్గొన్నారు.

# సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను తీశారు..

- చిట్యాల ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి..
- సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ కార్యదర్శి మారపల్లి మల్లేష్

అక్షర దర్బార్, చిట్యాల : టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన సరోజ లో బీపితో ఇబ్బంది పడడంతో ఆమె చిట్యాల సంస్థకు తీసుకొస్తే డాక్టర్లు, సిబ్బంది, నిర్లక్ష్యం చేయడం మూలంగానే సరోజన మృతి చెందిందని, డ్యూటీ డాక్టర్, సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. సరోజనకు లో బీపీ రావడంతో రాత్రి 12 గంటల సమయంలో చిట్యాల సివిల్ ఆస్పత్రికి అంబులెన్సులో తరలించడం జరిగిందని, ఈ క్రమంలో అంబులెన్స్ లో తీసుకొచ్చిన ఈ పీటీ ఆక్సిజన్ పెడుతున్న సమయంలో అది పేలడంతో ఈపీటి వెంటనే బయటికి వచ్చాడని ఆయన తెలిపారు. భయంతో సరోజన అరుస్తున్నా అరగంట వరకు డాక్టర్ గాని, సిస్టర్స్ గాని సెక్యూరిటీ సిబ్బంది గానీ వార్డు భాయ్ గాని సంఘటన స్థలానికి రాలేదని దీంతో సరోజన మృతి చెందిందన్నారు. ఆ తర్వాత వచ్చిన డాక్టర్ ఆక్సిజన్ పెట్టి ఆమె చనిపోయింది నేను చేసే ప్రయత్నం చేశాను అంటున్న డ్యూటీ డాక్టర్ వాస్తవంగా రాత్రి 12 కాకముందుకే ఎక్కడ ఉన్నాడో తెలియదన్నాడు. ప్రాణాలు కాపాడతారని వస్తే డాక్టర్ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ప్రాణాలు పోయాయని తక్షణమే ఇన్చార్జి సూపరింటెండెంట్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పైన చట్టపరమైన చర్య తీసుకోవాలన్నారు. ఏ పేషెంట్ ఆసుపత్రికి వచ్చిన ట్రీట్మెంట్ చేయకుండా భూపాలపల్లికి వెళ్ళమంటూ గాంధీ హాస్పిటల్ కి వెళ్లమని రిఫర్ చేస్తూ అవస్థలు పెడుతున్నారని మల్లేశం ఆరోపించారు. గతంలో నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికీ ఎంతో అందుబాటులో ఉన్నటువంటి చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రి దివాలా తీయడానికి కారణం పాలకుల నిర్లక్ష్య మేనన్నారు. తక్షణమే హాస్పిటల్ పైదృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బందికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.



# స్థానిక పోరులో అధికారపార్టీని మట్టి కరిపించాలి..

- బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రతినిధి శానబోయిన రాజ్ కుమార్

అక్షర దర్బార్, దుగ్గొండి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ ను మట్టి కరిపించి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఎన్నారై టీఆర్ఎస్ అధికార ప్రతినిధి శానబోయిన రాజకుమార్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటాపురం గ్రామంలో ఎంపీటీసీ పరిధి జనరల్ బాడీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు కందిపల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఎంపీటీసీ పరిధి ఇన్చార్జ్ శానబోయిన రాజ్ కుమార్ పాల్గొని



మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీర్వాదంతో పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో గ్రామంలో అభ్యర్థి గెలుపు కొరకు అందరు కంకణ బద్దులమై సైనికులుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం పీఏసీఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు నాంపల్లి సుధాకర్, వ్యవసాయ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయ మోహన్, మండల నాయకులు ఊరటి రవి, తాళ్లపల్లి వీరస్వామి, మాజీ సర్పంచ్ దారావత్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ఉరటి జయపాల్ రెడ్డి, గుండెబోయిన రవి, కక్కర్ల సాంబయ్య, ఏడాకుల రమణరెడ్డి, దుగ్గొండి మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్కటి రాజు, కుమార్, గ్రామ పార్టీ సభ్యులు ఉప అధ్యక్షులు ఊరటి రామచంద్రు, మంద రాజు, అదర్ సండే రాజు, గోరకటి రఘుపతి, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

- బీజేపీలోకి భారీగా చేరికలు



అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి బారిషాక్ తగిలింది. మండలంలోని రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్క రాజేష్ తో పాటు 45మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ లో చేరారు. సోమవారం పార్టీలో చేరిన వారందరికీ వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమన్నారు. రేషన్ బియ్యం అయినా, రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా దొరకడంలోనైనా, రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలోనైనా, గ్రామాలలో శ్మశాన వాటికలు నిర్మించడంలోనైనా, పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి లైట్ల ఏర్పాటైనా, రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను బీజేపీ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందినీ తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వల్లె పర్వతాలు, మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసమే 'కార్డన్ అండ్ సెర్చ్'

- మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ప్రజల రక్షణ కోసమే 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహిస్తున్నామని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు అన్నారు. సోమవారం జిల్లాలోని కురవి మండలం, బలపాల లింగ్య తండాలో 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహిచడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా అవగాహన కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు మాట్లాడుతూ ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో 2 క్వింటళ్ల నల్ల నెల్లం, 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని, 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు చెప్పారు. సరైన కాగితాలు లేని 12 ద్విచక్ర వాహనాలు, 02 ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రజల రక్షణార్థం మాత్రమే కట్టడి ముట్టడి కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సైలు సతీష్, కేసముద్రం ఎస్సై మురళి, రూరల్ ఎస్సై దీపిక, ఎస్సై నరేష్, ఎస్సై రవికిరణ్, 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.



# జాతిని జాగృతం చేద్దాం..: మంద దేవేంద్ర ప్రసాద్



అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా స్థాయి మాదిగ ఉద్యోగ సమాఖ్య సమావేశం స్థానిక గాదే రుక్మారెడ్డి హై స్కూల్ నందు జిల్లా అధ్యక్షులు శ్రీ దోసపాటి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మాదిగ జాతి గర్వించదగ్గ ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ, మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాన్నివిజయతీరాలకు చేర్చి ఎస్సీ వర్గీకరణ లక్ష్యాన్ని సాధించి ఆ ఫలాలు తన జాతి బిడ్డలకు అందించాడని అన్నారు. ఉద్యమ ప్రస్థాన కేంద్రంగా జాంభవ భవన నిర్మాణం జరుపుకుంటున్న సందర్భంలో అందుకు మాదిగ ఉద్యోగులు సహకరించాలని కోరినారు అంతిమంగా మన బిడ్డలు విద్యా స్థాయి పెంచుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని, ఆపై రాజ్యాధికారం వైపు మన ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సోమారపు ఐలయ్య, రాష్ట్ర నాయకులు యెల్తురి దిలీప్ కుమార్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహంకాళి బుచ్చయ్య మాదిగ , జిల్లా నాయకులు జలగం వీరస్వామి, దైద వెంకటేశ్వర్లు, గుండెపాక ప్రభాత్, ఐత కృష్ణ, గాదే యాకన్న, ధర్మారపు రమేష్, పాండుల లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు నాయకులు కామ్రేడ్ అలువాల రాజయ్య మృతిచెందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సుర్ణపు సోమయ్య అన్నారు. సోమవారం పత్తిపాక ప్రాంతానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రాజయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్నికి పార్టీ ఆధ్వర్యంలో ఎర్రటి పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య మాట్లాడుతూ రాజయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు బానోతు వెంకన్న, హేమా నాయక్, మందుల మహేందర్, పులిగుజ్జు వెంకన్న,



లాలయ్య ఎర్ర శ్రీనివాస్, ఎండి రజాక్ అలువాల ఆనంద్, పార్టీ సభ్యులు కమ్యూనిస్టు అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## గీతవృత్తిని కాపాడుకోవాలి..



అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం పరకాల ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులు తాటి, ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, లక్ష్మీపురం మాజీ సర్పంచ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్, ఎక్సైజ్ ఎస్ఐ సులోచన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతవృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎక్సైజ్ ఎస్సై సులోచన, లక్ష్మీపురం నాగారం గౌడ సంఘ నాయకులు ఆముదాలపెల్లి తిరుపతి గౌడ్, ఏరుకొండ సంతోషం గౌడ్, బోల్లిపెల్లి మల్లయ్య గౌడ్, ఆముదాలపెల్లి యాదగిరి, ఓదెలు,రవీందర్, గడ్డం నరహరి, మార్క శ్రీను, దూలం శ్రీను, కట్టగాని సుధాకర్, కిరణ్, మార్క రాజయ్య, సుధాకర్, పర్శయ్య, పరకాల ఎక్సైజ్ సిబ్బంది, గౌడ గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం..

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం..
- మంత్రుల సభకు వరణుడి ఆటంకం..

అక్షర దర్బార్, రేగొండ : కొత్తపల్లి గోరి మండల రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తానని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటైన కొత్తపల్లి గోరి మండలాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పర్యటించారు. మంత్రులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ లు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. మంత్రులు పోలీసు గౌరవ వందనం స్వీకరించి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన తాత్కాలిక పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా సఖపురం దివ్య బాధ్యతలు చేపట్టగా ఎస్సై దివ్యను మంత్రులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హై స్కూల్ గ్రౌండ్ లో మండల ప్రజలతో సభను ఏర్పాటు చేయగా వారిని ఉద్దేశించి ముందుగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పు చేసి నాయకులు జేబులు నింపుకున్నారే తప్ప..ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి ఏది అమలు చేయలేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం 3500 ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, సబ్సిడీతో సోలార్ పవర్ ప్లాంట్లను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### సభకు వరణుడి ఆటంకం..

సభలో ఎమ్మెల్యే మాట్లాడుతుండగానే వాన ఒక్కసారిగా దంచి కొట్టింది. దీంతో సభకు వచ్చిన మహిళలు, కార్యకర్తలు కుర్చీలు,పరదాలు మీద కప్పుకొని నిల్చున్నారు. మంత్రులు సభను ఉద్దేశించి మాట్లాడుతారని ఆసక్తిగా చూసిన వరుణుడు కనుకరించక పోవడంతో సభ మధ్యలోనే మంత్రులు వెళ్లిపోయారు.

### భూ బాధితుల్లో ఆందోళన...

కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ఎన్నో యేండ్ల నుండి భూ సమస్యలు ఉన్నాయి.గోరి సాహెబ్ పేరు మీద 7 వేల ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో రైతులందరూ సాగులో ఉన్న వారికి పట్టాలు లేవు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సభలో వారి సమస్యకు పరిష్కారం చూపి పట్టా పాసు పుస్తకాలపై దృష్టి సారించడంలో ఏం మాట్లాడతారో అని ఆసక్తిగా చూశారు. కానీ వరుణుడి ఆటంకంతో సభ మధ్యలోనే మంత్రి పొంగులేటి వెళ్లిపోవడంతో భూ బాధితులు నిరుత్సాహ పడ్డారు.



# కలెక్టర్లతో సీఎం వీసీ.. పలు అంశాలపై సమీక్ష



అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన సమీక్ష జరిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, దనసరి అనసూయ సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఈ వీసీకి హాజరయ్యారు. ఆయా జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం కలగకుండా చూడాలి. వర్షపు నీటిని వృధాగా పోనివ్వొద్దు. వర్షాల వల్ల ప్రజలకు ఏ మాత్రం ఇబ్బంది కలగద్దు. పిడుగు పాటుకి మానవ , జంతు, ఆస్తి నష్టం జరగకుడదు. ఒకవేళ జరిగితే... వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులను అప్రమత్తం చేయాలి. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ రాకుండా తగు చర్యలు తీసుకోవాలి. దోమల వ్యాప్తి జరగకుండా.. శానిటేషన్ చర్యలు వెంట వెంటనే తీసుకోవాలి. డాక్టర్లు విధిగా.. 24 గంటలు అందుబాటులో ఉండాలి. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలి. క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరగాలని సీఎం అన్నారు. యూరియా స్థాక్ మీద ప్రజలకు వాస్తవాలు తెలిసేలా ఫెర్టిలైజర్ షాప్ ల బయట డిస్ప్లే చేయాలి. రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని నియమించాలి. వ్యవసాయనికి కాకుండా ఇతర అవసరాల కోసం దారి మళ్లీస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. ఎరువుల మీద కంప్లైంట్ లు ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ పెట్టండి అని చెప్పారు. కొత్త రేషన్ కార్డు, అలాగే మార్పులు, చేర్పుల ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగాలి. ఈ నెల 25 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డులను పంపిణి చేయాలి. ప్రతీ మండలంకి ఒక అధికారిని పెట్టి.. రేషన్ కార్డులు ఎన్ని ఇస్తున్నారు.. తదితర విషయాలు ప్రజలకు తెలియజేయాలి. రేషన్ కార్డు పంపిణి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలని అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని ముఖ్యమంత్రి అన్నారు. హనుమకొండ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ స్నేహ శబరిష్, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, వరంగల్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

